మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# రేషన్ కార్డు మీద ఇక నుండి సన్నబియ్యం..

**మాది పేదల ప్రభుత్వం.. సామాన్యులకు అండగా ఆసరా ఫించన్లు**

**1,2 వార్డులలో పర్యటించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



వార్డుల్లో పర్యటించిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్18, ప్రభాతవార్త:** మాది పేదల ప్రభుత్వమని, సామాన్యుల అభ్యున్నతి లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వ పాలన సాగిస్తు న్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని 3వ వార్డు పోచమ్మగుడి కాలనీలో మంగళవారం రాత్రి మంత్రి.నిరంజన్ రెడ్డి వార్డు నిద్ర చేశారు.ఉదయం 1,2 వార్డులలో పర్యటించి,ఈ ఎన్నికల్లో అండగా నిలవాలని ప్రజల ఆశీర్వాదం కోరారు.ఈ సందర్బంగా గత ప్రభుత్వం ఇచ్చిన రూ.200 ఫించన్ రూ.2016 చేశామని,రూ.500 ఫించన్ రూ.4016 చేశామని గుర్తు చేశారు.ఈ సారి అధికారంలోకి రాగానే రూ.2016 ఫించన్ రూ.5000,రూ.4016 ఫించన్ రూ.6000 పెంచి చూయిస్తామని ఆశభావం వ్యక్తం చేశారు.పేదల వంట భారం తగ్గిం చేందుకే రూ.400 సిలిండర్ అందించడం జరుగుతుందని,ప్రతి కుటుంబానికి ధీమాగా..కేసీఆర్ రూ.5 లక్షల భీమా వర్తించేలా ప్రణావళి రూపొందించామని అన్నారు.రేషన్ కార్డు మీద ఇక నుండి సన్నబియ్యం అందించడం జరుగుతుందని,సామాన్యుల అభ్యున్నతి లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వ పాలన సాగిస్తున్నారని అన్నారు.జిల్లా కేంద్రంలో అన్యాక్రాంతమైన చెరువులను పునరుద్దరించి ట్యాంక్ బండ్ లుగా మార్చామని,మరుగునపడ్డ స్థలాలను పార్కులుగా తీర్చిదిద్దామన్నారు.11 పార్కులను అహ్లాదకరంగా తీర్చిదిద్ది ఓపెన్ జిమ్ లు ఏర్పాటుచేశామని వెల్లడించారు.వారి వెంట మున్సిపల్ చైర్మన్,గట్టు యాదవ్, మార్కెట్ చైర్మన్,రమేష్ గౌడ్ కౌన్సిలర్ కాగితాల లక్ష్మి నారాయణ,కాగితాల గిరి తదితరులు ఉన్నారు.

## మంత్రి చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరికలు..

**-లక్ష ఓట్లకు పైగా మెజార్టీతో శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపిస్తామన్న నాయకులు**



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాగరి వెంకటస్వామి మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గత పదేళ్లుగా మంత్రి ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి అధికార పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఇన్నాళ్లు అభివృద్ధికి దూరంగా ఉన్నందుకు చింతిస్తున్నట్లు పేర్కొన్నారు.ఒకప్పుడు తాగునీటికికూడాకష్టాలు పడిన మహబూబ్‌నగర్‌ను ఊహించని విధంగా అన్నిరంగాల్లో అభివృద్ధిచేసిన మంత్రిని ప్రస్తుత ఎన్నికల్లో లక్షఓట్లకు పైగా మెజార్టీతో గెలిపిస్తామని ఆయన తెలిపారు.24గంటలు ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్న మంత్రికి అందరు అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.కారుగుర్తుకు ఓటు వేయడంద్వారా మరింత అభివృద్ధిని చేసుకుందామన్నారు. బ్యాగరి వెంకటస్వామితో పాటు మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి గుడ్ల రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి హరేందర్, నాయకులు పత్తి పవన్‌కుమార్, పత్తి మహేష్, బి.సూర్యరాజు, వి.కిరణ్, కృష్ణ, బి.లక్ష్మి, బి.వెంకటలక్ష్మి, గాజ వెంకటయ్య, మెట్టు సంజీవ్, బేగరి లక్ష్మయ్య, గుంత గోపాల్, కారంగి శివ, వెంకటలక్ష్మితో పాటు 100 మంది పార్టీలో చేరారు.

## గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ చేరికలు...

**-డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



పార్టీలో చేరిన నాయకులతో చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతూ కార్యకర్తల సమూహంతో పల్లె పల్లెన కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ స్కీంలను వివరిస్తూ ముందుకు సాగుతున్నామని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం అచ్చంపేట మండలంలోని గుంపెన్‌పల్లి,అంకిరోనిపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో అచ్చంపేట ఆగమైందని, విద్య, వైద్యానికి నోచుకోక నల్లమల్ల ప్రాంత ప్రజలు అల్లాడుతున్నారని ఆయన విమర్శించారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మభ్య పెట్టి మరోసారి గద్దెనెక్కేందుకు చూస్తున్నారే తప్ప రాష్ట్ర, ప్రజల అభివృద్ధికి ఏ మాత్రం ముందుకు సాగడం లేదన్నారు. 9 సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో చేర్చి రాష్ట్ర ప్రజలను దౌర్భగ్య స్థితికి తీసుకొచ్చిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి నెల మహిళలకు రూ.2500లు, రూ.500లకు గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా, ఎకరాకు రూ.15వేలు, కూలీలకు రూ.12వేలు, వరి పంటకు రూ.500ల బోనస్, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇండ్లు లేని వారికి ఇంటి స్థలం, ఇల్లు నిర్మాణానికి రూ.5లక్షలు, విద్యార్థులకు రూ.5లక్షల విద్యభరోసా, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్, వృద్ధులు, వితంతవులు, వికలాంగులు, బీడీ కార్మికులకు, ఒంటరి మహిళలకు, కల్లు గీత, నేత కార్మికులకు, ఎయిడ్స్, ఫైలేరియా బాధితులకు నెలకు రూ.4వేల పెన్షన్, పేదలకు రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా పథకం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి..




**నారాయణపేట ప్రతినిధి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** ఎన్నికల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని ఎన్నికల శిక్షకులు అన్నారు.బుధవారం శాసన సభ ఎన్నికల నిర్వహణపై ప్రెసిడింగ్ ఆఫీసర్స్ ఆఫ్ పోలింగ్ స్టేషన్ పై నోడల్ అధికారులతో ఎన్నికల నిర్వహణ పై నోడల్ అధికారులకు ఎన్నికల సిబ్బందికి జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు డి ఆర్ డి ఏ గోపాల్,డిబిసిడిఓ కృష్ణమాచారి,వ్యవసాయాధికారి జాన్ సుధాకర్ శిక్షణ ఇచ్చారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ,ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని నోడల్ అధికారులకు కీలక సూచనలు ఆఫీసర్లు, ఫ్లయింగ్‌స్క్వాడ్ బృందాలు,కౌంటింగ్ సూపెర్వైజర్లు,అబ్జర్వర్ల నియామకాలకోసం సరిపడా సిబ్బందిని గుర్తిస్తూ, ర్యాండమైజేషన్ ద్వారా నియామకాలు జరపాలని సూచించారు. పోలింగ్,కౌం టింగ్ ఎన్నికల విధులపై పూర్తి అవగాహన కల్పించేలా శిక్షణ తర గతులు నిర్వహించాలని,అవసర మైన సిబ్బందిని రిజర్వులో సిబ్బందిని రిజర్వులో సిద్దంగా ఉంచా లని ఆదేశించారు.నియోజకవరనఆగల వారిగా సరిపడా వాహనాలను సిద్దం చేసుకోవాలని మార్గని ర్దేశం చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరు ఈనెల 31వరకు ఓటరునమోదు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్‌శాతం పెంచేందుకు ప్రతి ఓటరు తమ ఓటుహక్కు వినియోగించుకునేలా విస్తృత ప్రచార,కళాజాత కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అక్రమ మద్యం,నగదు,మత్తు,పదార్థాలు సరఫరాపై గట్టి నిఘా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో నోడల్ అధికారులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా మద్దతు బీఆర్ఎస్‌కే....

**- మండలంలో పార్టీ కార్యాలయం ప్రారంభం**

**- ఆశీర్వాద విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**వెల్దండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రజా మద్దతు బీఆర్ఎస్ పార్టీకేనని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని సివిల్ సప్లై కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాసరెడ్డి, పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌లు మండల పార్టీ అధ్యక్షులు యెన్నం భూపతి రెడ్డితో కలిసి ప్రారంభించారు. మండల కేంద్రంలోని ఎవీఆర్ గార్డెన్‌లో బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఆశీర్వాద విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గోళి శ్రీనివాస్‌రెడ్డి, జైపాల్‌యాదవ్‌లు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు చేపట్ట దిగ్విజయంగా అమలు పరిచారన్నారు. రైతు భీమా, రైతుబంధు, ఉచిత 24 గంటల విద్యుత్, కళ్యాణలక్ష్మి, షాది ముబారక్, మిషన్ భగీరథ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. మెనిఫెస్టోలో సీఎం కేసీఆర్ తెల్లరేషన్ కార్డులు కలిగిన వారికి భీమా చేర్చారని, మెనిఫెస్టో పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు నిరుపేదలకు ఎంతో ఉపయోగపడనున్నాయి. కాంగ్రెస్, బీజేపీ పార్టీలతో దేశానికి, రాష్ట్రానికి ఒరిగిందేమి లేదని, కేసీఆర్‌ను చూస్తే ఆ పార్టీలకు వణుకు మొదలైందన్నారు. కాంగ్రెస్‌కు రాష్ట్రంలో ఏ మాత్రం ఆధరణ లేదన్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, ఎంపీపీలు విజయజైపాల్‌నాయక్, సామ మనోహర, రైతు సమన్వయ సమితి కన్వీనర్ భాస్కర్‌రావు, సర్పంచ్‌లు వెంకటేశ్వర్‌రావు, దార్లకుమార్, గోరటి శ్రీను, అంజయ్య, పత్యానాయక్, రామకృష్ణ, శ్రీనునాయక్, ఎంపీటీసీ వెంకటయ్య, రాములు, నాయకులు బాలేమియా, శేఖర్ ముదిరాజ్, నాగులునాయక్, జంగిలి యాదగిరి, నిరంజన్, కాలే వెంకటయ్య, కదారి కృష్ణయ్య, తిరుమల్‌రావు, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

# బంగారు తునక..

# పాలమూరు..!

- ఈ జిల్లా ఎప్పటికీ నా గుండెల్లోనే ఉంటది..
- మూడు నెలల్లో ఉదండాపూర్ రిజర్వాయర్‌కు నీళ్లందిస్తాం..
- లక్షా యాభైవేల ఎకరాలను తడుపుతాం
- లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి
- జడ్చర్లను అద్భుతంగా మార్చే బాధ్యత నాది..
- 3గంటల కరెంట్ కావాలా..24గంటలు కావాలి..
- జడ్చర్ల ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్



ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** పెండింగ్ ప్రాజెక్టులుగా ఉన్న నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, ఎంజీకేఎల్ పథకాలను పూర్తి చేసి సాగునీరందించామని, పాలమూరు - రంగారెడ్డి ఎత్తిఎపోతల పథకం 90శాతం పూర్తయిందని మిగతా పనులు కూడా త్వరగా పూర్తి చేసుకుని సాగునీరందితే పాలమూరు పాలుగారేలా మారుతుందని, బంగారు తునకగా తయారవుతుందని బీఆర్ఎస్ అధినేత , సీఎం కేసీఆర్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన ప్రసంగించారు. తాను ఉద్యమ సమయంలో ఉమ్మడి జిల్లాలో పర్యటించినప్పుడు దుంఖం కలిగిందన్నారు. నడిగడ్డకు వెళ్తే ఒక ఊరిలో ఏడ్చామన్నారు. జయశంకర్ సార్ తాను నారాయణపేట వెళ్లి తిరుగు ప్రయాణంలో మహబూబ్‌నగర్ చేరుకుంటున్న సమయంలో ఫతేపూర్ వద్ద చెట్లను చూస్తే అడవి సైతం బక్క పడ్డదని బాధపడ్డామని గుర్తు చేశారు. పాలమూరులో గంజి కేంద్రాలు పెడితే గుండెలు పగిలేలా ఆవేదన కలిగిందన్నారు. ముఖ్యమంత్రి దత్తత తీసుకున్నా పాలమూరులో కరువు పోలేద న్నారు. అపుడు తానే పాట రాసానని చెప్పారు. అప్పుడే జయశం కర్ సార్ చెప్పారని పాలమూరు ఎంపీగా పోటీ చేస్తే జిల్లా మారు తుందని, ఇక్కడి సమస్యలు తీరుతాయని చెప్పారు. అప్పుడు తనను గెలిపించే బాధ్యత లక్ష్మారెడ్డి తన భుజాల మీద వేసుకున్నాడ న్నారు. అన్నీ తానై ముందుకు నడిచి గెలిపించారి ప్రశంసించారు. తాను మహబూబ్‌నగర్ ఎంపీగా ఉండే తెలంగాణ సాధించానని మహబూబ్‌నగర్ చరిత్రలో ఆ కీర్తి శాశ్వతంగా ఉంటుందన్నారు. తొలి ఆరోగ్య శాఖ మంత్రిగా లక్ష్మారెడ్డి వైద్యశాఖ మంత్రిగా చాలా పని చేశారనిచ ఆయన వల్లే డయాగ్నొస్టిక్స్, మహబూబ్‌నగర్ మెడికల్ కళాశాలతోపాటు వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు ఆయన పుణ్యమే కొనియాడారు. పాలమూరు జిల్లాలో ఉన్న కాంగ్రెస్ దద్దమ్మ ఎమ్మెల్యేలు ఇప్పటికీ కనీసం అవగాహన లేక జూరాల బెత్తెడు ప్రాజెక్టు అని 9 టీఎంసీల కెపాసిటీ ప్రాజెక్టు నుంచి రోజుకు 2టీఎంసీలు తోడితే నాలుగు రోజులకే ఖాళీ అవుతుందన్నారు.అందుకే జూరాల నుంచి శ్రీశైలానికి మార్చామన్నారు. బాజాప్త శ్రీశైలం నుంచి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి నీళ్లు తీసుకుంటామని తేల్చిచెప్పారు.

1956లో జరిగిన చిన్న పొరపాటుతో తెలంగాణను ఆంధ్రాలో కలిపితే ఆగం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరుతోపాటు జడ్చర్లలో కూడా చాలా మంది వలస పోయారని, ఈ జిల్లా కవి గోరటి వెంకన్న పాలమూరులో పల్లెర్లు మొలిచే పాటలు రాశారని గుర్తు చేశారు. పిడికెలెత్తి ..

– మిగతా 2 లో..






## అచ్చంపేట ప్రజలను తుదిశ్వాస వరకు కాపాడుకుంటా...

**- మహిళలు హారతులతో గువ్వలకు స్వాగతం**

**రంగాపూర్‌లో పలువురు బీఆర్ఎస్‌లో చేరిక**

**- ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్



పర్యటనకు విచ్చేసిన ప్రభుత్వ విప్‌కు స్వాగతం పలుకుతున్న యువతులు

**వంగూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** వెనుకబడిన ప్రాంతం నల్లమల్ల ప్రాంతంలో జీవిస్తున్న ప్రజలకు ఏర్పడిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారికి అందుబాటులో ఉండి నా తుదిశ్వాస వరకు కాపాడుకుంటానని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. బుధవారం వంగూరు మండలంలోని మిట్టసదగోడు, కోనాపూర్, జాజాల తండా, రంగాపూర్ గ్రామాల్లో గడప గడపకు బీఆర్ఎస్ పథకాల కార్యక్రమాన్ని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి గువ్వల బాలరాజు ముఖ్య అతిథిగా హజరయ్యారు. రంగాపూర్ గ్రామంలో కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్ సారథ్యంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్, సీపీఎం పార్టీలకు చెందిన కొంత మంది కార్యకర్తలు గువ్వల బాలరాజు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి గులాభి కండువాలు కప్పి ఆహ్వానించారు. గ్రామాల్లో పర్యటనకు విచ్చేసిన గువ్వలకు ఆయా గ్రామాల మహిళలు నూదిటిన తిలకం దిద్ది హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అచ్చంపేట రానున్న ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి ప్రజల ఆశీర్వాదంతో అచ్చంపేట కోటపై గులాబి జెండాను ఎగురవేస్తామని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో లబ్ధి పొందుతున్న ప్రతి మహిళా, యువకులు, వృద్ధులు ఖచ్చితంగా బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండి హ్యాట్రిక్ – మిగతా2లో..

## పోలింగ్ మెటిరియల్ సరఫరా , సేకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** చిట్యాల గ్రామం వద్ద ఉన్న మార్కెటింగ్‌యార్డును పోలింగ్ మెటీరియల్ సరఫరా, సేకరణ కేంద్రంగా వినియోగించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లాకలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం సంబంధిత అధికారులతో కలిసి చిట్యాల వద్ద ఉన్న మార్కెట్ యార్డు భవనాన్ని పరిశీలించారు. ఈ.వి.యంలు, వి.వి.ప్యాట్లు ర్యాండమైజేషన్ పూర్తి అయిన తర్వాత మార్కెట్ యార్డు భవనంలోకి మార్చడం జరుగుతుందని,ఎప్పటిలోగా భవనానికి ఎన్నికల నియమావళి నిబంధనల ప్రకారం ఉండాల్సిన అన్ని వసతులు సిద్ధం చేయాలని అధికా రులను ఆదేశించారు.విద్యుత్తు, సి.సి.కెమెరాలు,ఇతర మౌలిక వసతులు అన్ని పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ యస్.తిరుపతి రావు,ఆర్డీఓ పద్మావతి,ఎలక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## సి విజిల్ యాప్‌పై అవగాహన పెంచాలి..

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

**ఎన్నికల పై ఉమ్మడి జిల్లా కలెక్టర్లతో సమావేశం..**



ఎన్నికల అధికారికి స్వాగతం పలుకుతున్న కలెక్టర్ జి.రవి నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న వికాస్ రాజ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబర్ 18,ప్రభాత వార్త :** ఎన్నికల సందర్భంగా ఏర్పాటేచేసిన సి విజిల్, ఎన్నికల ఫిర్యాదుల మానిటరింగ్ సెల్ లకు బహుళ ప్రాచుర్యం కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.బుధవారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సమయంలోని జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్ తో కలిసి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జిల్లా కలెక్టర్లు ,జిల్లా ఎన్నికల అధికారులు,జిల్లా ఎస్పీలు,రిటర్నింగ్ అధికారులతో శాసనసభ ఎన్నికల సంసిద్దతపై సమావేశం నిర్వహించారు.సి విజిల్‌తో పాటు,జిల్లా ఎన్నికల అధికారుల కార్యాలయాలలో ఏర్పాటు చేసిప కంప్లెయింట్ మానిటరింగ్ సెల్ కు సంబంధించిన సమాచారాలపై విస్తృత ప్రచారం నిర్వహించినట్లయితే ఎన్నికలకు సంబంధించి ప్రజలకు ఫిర్యాదులకు సులభంగా ఉంటుందన్నారు. సి విజిల్ యాప్ పై అన్ని గ్రామాలలో పోస్టర్లను ఏర్పాటు చేసి ప్రజలందరికి తెలిసేలా ఏర్పాటు చేయాలని చెప్పారు. రాజకీయ పార్టీలు,పార్టీల ప్రతినిధులు నుండి వచ్చే ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్లు,ఎస్పీలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు.

ఎన్నికలలో డబ్బు,మద్యం అరికట్టేందుకు ఎఫ్ ఎస్ టి కదలికలు చాలా ముఖ్యమని,అలాగే సి విజిల్ యాప్ సైతం చాలా ముఖ్యమని అన్నారు. జిల్లా ఎన్నికల అధికారుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి బృందాల కెమెరాలకు అనుసంధానం చేయాలని చెప్పారు. కొత్త గా ఓటర్లుగా నమోదు చేసుకున్న వారి ఓటరు గుర్తింపు కార్డులు సక్రమంగా ప్రింట్ వచ్చేలా పున:పరిశీలన చేసుకోవాలని సీఈవో కలెక్టర్లను ఆదేశించారు.ఈవీఎంల ర్యాండమైజేషన్,భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని,సువిధ యాప్ ద్వారా అన్ని అనుమతులు ఒకే చోట ఇవ్వాలని,ఎన్నికల సందర్భంగా ఎలాంటి శాంతి భద్రతల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.మోడల్ పోలింగ్ కేంద్రాల్లో స్థానిక సంస్కృతి,సాంప్రదాయాలు ప్రతిబింబిచే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు.ఎన్నికల సజావుగా నిర్వహించేందుకు అన్ని గ్రామాల నుండి పటిష్టమైన సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఆయా పోస్టులు ఖాళీ లేకుండా చూసుకోవాలని,నామినేషన్ల సందర్భంగా రిటర్నింగ్ అధికారుల ఛాంబర్లు సరిపోయే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ల విషయంలో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్బంగా మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ మహబూబ్‌నగర్ జిల్లాలో శాసనసభ ఎన్నికల సంసిద్దత పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.అనంతరం గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి,వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్,నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్,మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్,గద్వాల జిల్లా ఎస్పీ రితిరాజ్,నారాయణ పేట జిల్లా ఎస్పీ యోగేష్ వర్ధన్,వనపర్తి జిల్లా ఎస్ పి రక్షిత, నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ వైభవ్ లు వారి జిల్లాలలో శాసన సభ ఎన్నికల నిర్వహణకు తీసుకున్న చర్యలకు వివరించారు.ఈ సమావేశానికి జోగులంబ డి ఐ జి ఎల్ ఎస్ చౌహన్,మక్తల్ రిటర్నింగ్ అధికారి, ఐఎఎస్ అధికారి మయాంక్ మిట్టల్,నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఐ ఎ ఎస్ అధికారి కుమార్ దీపక్,గద్వాల జిల్లా రిటర్నింగ్ అధికారి ఐఏఎస్ అధికారి అపూర్వ చౌహన్,ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు,పోలీసు నోడల్ అధికారులు హాజరయ్యారు.అనంతరం సీఈవో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం సమీపంలోని జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతిపాదించనున్న ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని,అలాగే మహబూబ్‌నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.మహబూబ్‌నగర్ ఆర్డీఓ అనిల్ కుమార్,గ్రామీణ తహసిల్దార్ సుందర్ రాజు,మహబూబ్‌నగర్ అర్బన్ తహసిల్దార్ నాగార్జున,డిప్యూటీ తహసీల్దార్ శ్యాం సుందర్ రెడ్డి ఐ క్రాంతి కుమార్ గౌడ్,చైతన్య తదితరులు ఉన్నారు.

## శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ



దేవాలయ నిర్మాణ భూమి పూజలో కౌన్సిలర్ దంపతులు

**కల్వకుర్తిరూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో నూతనంగా నిర్మించనున్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయ నిర్మాణానికి కౌన్సిలర్ కుడుముల చైతన్య కిశోర్‌రెడ్డి, పీఎసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు గావించి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. దేవాలయ భూమి పూజ కొరకు నిర్వహించిన హోమ కార్యక్రమంలో కాలనీ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. దేవాలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.

## జాతీయస్థాయి మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి



నేషనల్ మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది

**వీపనగండ్ల, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2022, 2023 విద్యా సంవత్సరంలో ద్వితీయ సంవత్సరంలో ఎంపీపీ గ్రూప్ లో 940 మార్కులు నాగరాజు కు ద్వితీయ సంవత్సరంలో ఎంపీపీ గ్రూప్ లో 940 మార్కులు సాధించినందుకు జాతీయ మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జి రామ్ రెడ్డి, కళాశాల సిబ్బంది విద్యార్థిని అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మానవరుల అభివృద్ధి శాఖ ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో 940 పైన మార్కులు సాధించిన విద్యార్థులను ఎంపిక చేసి నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ ఇస్తారని వీరికి డిగ్రీ చదువుతున్న మూడు సంవత్సరాలు ప్రతి సంవత్సరం రూపాయలు 10,000/ చొప్పున, పోస్ట్ గ్రాడ్యుయేట్ చదువుతున్నప్పుడు సంవత్సరానికి రూపాయలు 20,000/ చొప్పున రెండు సంవత్సరాలు స్కాలర్షిప్ ఇస్తారని తెలియజేశారు. నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైన మా కళాశాల విద్యార్థి ఎం కార్తిక్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామ్ రెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అదృశ్యం అయిన వ్యక్తి మృత్యువాత



పానుగల్ మండల కేంద్రంలో అనుమానాస్పందంగా మృతి చెందిన వ్యక్తి శాంతయ్య

**పానుగల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన ప్యాట శంత య్య గత మూడు రోజుల క్రితం అదృశ్యమైన సంగతి విధితమే. కాగా మండల కేంద్రంలోని ఈదమ్మ గుడి సమీపంలో ఉన్న నీళ్ల లేని బావి లో బుధవారం శవమై ప్రత్యక్షమయ్యాడు. ఇది హత్యా, ఆత్మహత్యా సాధారణ మృతియో.. తెలియాల్సి ఉంది. పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ఆసుపత్రి తరలించారు. పానగల్ ఎంపీపీ మామిల్లపల్లి శ్రీధర్‌రెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించి మృతికి గలకారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వేణు మాట్లాడులూ మృతి గల కారణాలు తెలియాల్సి ఉందని మృతుని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేయనున్నట్లు ఎస్ఐ వేణు తెలిపారు.

## దుర్గమాతను దర్శించుకున్న జూపల్లి అరుణ్



**వీపనగండ్ల, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో, కచేరి దగ్గర కొలువైన దుర్గమ్మ పూజలో పాల్గొన్న జూపల్లి తనయుడు అరుణ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దుర్గమాత ని నిలబెట్టి అనేకమైన పూజలు నిర్వహించి తొమ్మిది రోజులు నిష్టగా పూజలు చేసి దుర్గమాత వారిని నిమజ్జనం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం దుర్గామాత పూజలు నిర్వహించుకోవాలని కమిటీకి తెలపడం జరిగింది. వీపనగండ్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య, ఎత్తం కృష్ణయ్య, కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, వైయస్ వెంకటయ్య, గ్రామ అధ్యక్షుడు నక్క విష్ణు, డీలర్ బసవరాజు గౌడ్, రవీందర్ రెడ్డి, గోపి, చాపల సుధాకర్, ఆదయ్య, కావలి మహేష్, జానకి రాముడు, శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో జూపల్లి తనయుడు అరుణ్‌ను శాలువలతో సన్మానించడం జరిగింది.

## రేవంత్‌రెడ్డి సమక్షంలో జెడ్పీటీసీ, సింగిల్ విండో వైస్ చైర్మన్‌లు కాంగ్రెస్‌లో చేరిక

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందని టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల జెడ్పీటీసీ హరిచరణ్‌రెడ్డి, తెల్కపల్లి మండల సింగిల్‌విండో వైస్ చైర్మన్ యాదయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మంద పర్వత్‌రెడ్డి, బండపల్లి సర్పంచ్ స్రవంతి సుఖ జీవన్‌రెడ్డి, రాంరెడ్డిపల్లి సర్పంచ్ లావణ్య మనోహర్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ రంగారెడ్డి, సిద్దు, తాళ్లపల్లి సర్పంచ్ భాస్కర్‌గౌడ్, కామారెడ్డిపల్లి ఉప సర్పంచ్ జానకి రాంరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ రాజావర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ శివకుమార్‌రెడ్డి, రాకొండ సరపంచ్ నరేందర్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీసీనియర్ నాయకులు మురళిధర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డిలు తమ వర్గీయులతో కలసి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బుధవారం హైదరాబాద్‌లో టీపీసీసీ రేవంత్‌రెడ్డినివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపిస్తామని వారు పేర్కొన్నారు.



రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు

## సమాజంలో అందరు భక్తి భావంతో మెలగాలి

- జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి
- ధనలక్ష్మి అలంకరణలో వాసవీమాత



**కల్వకుర్తి, అక్టోబర్18 ప్రభాత వార్త:** సమాజంలోని ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలుగాలని జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాల యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు ధనలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలకు తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా హాజరవ్వగా ఆలయ అర్చ కులు ఆయనను పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ ట్రస్టీ చైర్మన్ జూలూరి రమేష్‌బాబు, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలుగావించారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జాతీయ భావం కలిగి ఉండాలని, దేశంపై ప్రేమ కలిగి



ఆచారిని పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

ఉండాలన్నారు. అందరు అందరికి అన్ని విధాల అండగా నిలిస్తే ఏమైనా సాధించుకోవచ్చునని ఆచారి కోరారు. అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఆచారితో పాటు పలువురు బీజేపీ నాయ కులను జూలూరి రమేష్‌బాబు, ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, కోశాధికారి శివ్వ జగదీ శ్వర్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు అశోక్, కార్యదర్శి రాఘవేందర్, కోశాధికారి డాక్టర్ శ్రీను, వాసవీక్లబ్ అధ్యక్షులు చిదిరే శ్రీను, ఆమనగల్లు మాజీ జెడ్పీటీసీ హరిప్రసాద్, ఆర్యవైశ్య మహాసభ సభ్యులు, వాసవీక్లబ్ సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

■ 40 లక్షలతో మహలక్ష్మి అలంకరణలో వాసవీమాత ■ సప్తనదుల జలాలతో అభిషేకాలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్18 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న 53వ దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా 4వ రోజు రూ.40లక్షలతో వాసవీమాతను మహలక్ష్మి రూపంలో అలంకరించారు. సప్త నదుల నుంచి తరలించిన జలాలతో ప్రత్యేక కలశ పూజలు నిర్వహించి 1000 కలశాలతో వెయ్యి మంది జంటలతో ఆలయంలో ఊరేగింపు నిర్వహించి ఉత్సవ విగ్రహానికి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి సరస్వతి శ్యాంసుందర్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 53వ దేవీ శరన్నవరాత్రోత్సవాలను అత్యంత వైభవంగా సాంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహిస్తున్నట్లు వివరిం చారు. ప్రతినిత్యం ఉదయం మరియు సాయంత్రం సమయాల్లో నిర్వహించే పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఆలయ అర్చకులు జోషి పాండురంగశర్మ వేదమంత్రోచ్చరణల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాస సిండికేట్‌తో పాటు పలు



మహలక్ష్మి అలంకరణలో అమ్మవారు

ఆర్యవైశ్య సిండికేట్లు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



సప్తనదుల జలాలతో 1000 కలశాలతో వెయ్యి మంది జంటలతో ఆలయంలో ప్రత్యేక పూజలు

## ప్రచారంలో జోరు పెంచిన బీఆర్ఎస్!

-ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేసిన నాయకులు

**భూత్పూర్, అక్టోబర్18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరో నలభైరెండ్రోజుల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీఆర్ఎస్ శ్రేణులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. నాయకులు, స్థానిక నేతలు గడిచిన వారం రోజుల నుంచి ఇంటింటి ప్రచారం నిర్వహించడంలో తలామునకలయ్యారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల ఇప్పటికే భూత్పూర్ పట్టణ, రూరల్ ప్రాంతాల్లోని తండాలను చుట్టేసారు. తండాల్లోని ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లడుగుతున్నారు. ఎమ్మెల్యే సతీమణి వెంట మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డితో ముడా డైరెక్టర్లు మూస సాయిలు, సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్ పాటు కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, టిమురళిధర్‌గౌడ్ ఇతర నాయకులుంటూ ప్రచారంలో ఎమ్మెల్యే ఆలసతీమణి ఆల మంజులతో పాటు పాల్గొంటూ ప్రచారంలో భాగస్వామ్యులౌతున్నారు. బుధవారం ఆయా ప్రాంతాల నాయకులు తమ పరిధుల్లోని గ్రామాలు, జీపీలలో విస్తృతంగా పర్యటించారు. మద్దిగట్లలో ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి, తాటిపర్తిలో స్థానిక సర్పంచి ఆకుల వెంకటయ్యతో పాటు ముడా డైరెక్టర్ సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, పార్టీ నాయకుడు ఆకుల రాములుతో పాటు మరికొంత మంది నాయకులు, పోతులమడుగులో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణతో ఇతర



నాయకులు, గోప్లాపూర్ పరిధిలోని పలు తండాలలో కౌన్సిలర్ తూము శ్రీనివాస్‌రెడ్డి, మేకల సత్యనారాయణతో పాటు గిరిజన నాయకులు రాము రాథోడ్, బీక్యానాయక్, గోపాల్ నాయక్, నల్లగుట్టతండా, పెద్దతండా, బోరోన్ గుట్ట తండాలలో స్థానిక కౌన్సిలర్ బాలకోటి, రామకృష్ణ లతో పాటు పార్టీ సీనియర్ నాయకులు మూస బాలస్వామి, ముడా డైరెక్టర్ మూస సాయిలు, శివరాజ్‌తోఇతర నాయకులు పాల్గొంటూఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే ఆల స్వగ్రామం అన్నా సాగర్‌లో ఎమ్మెల్యే సోదరుడు ఆల శివర్ధన్‌రెడ్డితో పాటు యువకులు స్థానిక నూతనదేవాలయం నంచిఆరంభించి, ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి స్వగ్రామం మద్దిగట్లలో ఎంపిపి సమక్షంలో కొంత మందిమైనార్టీ నాయకులు, కార్యకర్తలు అధికార పార్టీ బీఆర్ఎస్‌లో చేరారు.

## శ్రీలలితాదేవిగా దర్శనమిచ్చిన దుర్గాదేవి

- అమిస్తాపూర్ జ్ఞాన సరస్వతీదేవి ఆలయంలో విశేష పూజలు, అన్నదానం

**భూత్పూర్, అక్టోబర్18, ప్రభాతవార్త:** ప్రతీ ఏటా ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి రోజును మొదలుకొని విజయవశమి వరకు జరిగే దేవి శరన్నవరాత్రులలో భాగంగా నాల్గో రోజైన బుధవారం అమ్మవారిని శ్రీలలితాదేవి అవతారంలో అలంకరించి విశేష పూజలందించారు. భూత్పూర్ మున్సిపల్ పట్టణంలో శ్రీఅంజనేయస్వామి దేవాలయం, అమిస్తాపూర్ శ్రీసాక్షిగణపతి, జ్ఞాన సరస్వతి ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గాదేవికి శరన్నవరాత్రులలో తొమ్మిది నైవేద్యాలు, తొమ్మిది అలంకరణలు, తొమ్మిది మంత్రాలతో అమ్మవారిని నిత్యం కొలుస్తారు. పాడ్యమి రోజున అమ్మవారిని స్వర్ణకవచాలంకృత దుర్గాదేవిగా అలంకరిస్తారు. అమ్మవారిని శైలపుత్రిగా కొలుస్తారు. రెండో రోజు విదియ రోజున అమ్మవారిని బాలా త్రిపురసుందరిదేవిగా, బ్రహ్మచారిణిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మూడో రోజు తదియ రోజున అమ్మవారిని గాయత్రీదేవిగా అలంకరించి కూశ్మాండ రూపిణిగా కొలుస్తారు. చవితి రోజున అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా, అమ్మవారిని స్కందమాతగా, ఐదోరోజు పంచమి రోజున లలితా త్రిపుర సందరిదేవిగా, ఆరో రోజు షష్టిరోజున మహాలక్ష్మిదేవిగా అలంకరిస్తారు. ఏడో రోజు సప్తమి రోజున మహా సరస్వతీదేవిగా కొలుస్తారు. ఎనిమిదో రోజు అష్టమిరోజున శ్రీదుర్గాదేవిగా అలంకరించి కొలుస్తారు. తొమ్మిదో రోజున నవమిరోజున మహిషాసురమర్ధిని అవతారంలో కొలుస్తారు. దశమిరోజున అమ్మవారిని శ్రీరాజరాజేశ్వరిదేవిగా కొలుస్తారు.



భూత్పూర్ పట్టణంలో వెలసిన శ్రీలలితాదేవిగా దర్శనమిస్తోన్న దుర్గాదేవి అమ్మవారు

భూత్పూర్‌లోని అంజనేయస్వామి ఆలయంలో కొలువుదీరిన దుర్గాదేవిని నిత్యం రోజు తీరొక రూపాలలో కొలుస్తూ మహిళలు, భక్తులు తరిస్తున్నారు. ఇక అమిస్తాసూర్‌లోని సాక్షి గణపతి ఆలయంలో వెలసిన శ్రీజ్ఞాన సరస్వతీదేవి ఆలయంలో అమ్మవారిని లలితాదేవి అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## విద్యార్థి విద్యాభివృద్ధికి క్లాస్మెట్ క్లబ్ ఆర్థిక చేయూత

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా బుధవారం పద్మావతి జూనియర్ కళాశాలలో క్లాస్మెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ పేద విద్యార్థిని కే.శైలజకు రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. దాతలు కందూరు సాయి ప్రసాద్ రూ.5వేలు, షాద్‌నగర్ వైద్యులు గుడిపాటి సురేష్‌లు రూ.5వేలు సమకూర్చారు. ఈ సందర్భంగా క్లాస్మెట్ క్లబ్ ఫౌండర్ వాస రాఘవేందర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న పేదరికం నిర్మూలించడానికి సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని విద్యార్థులకు తెలిపారు. గత పది సంవత్సరాలుగా పేద విద్యార్థులకు క్లబ్ తరుపున ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో క్లాస్మెట్ క్లబ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల శ్రీనివాసులు, నాగర్‌కర్నూల్ డివిజన్ కోశాధికారి ఖాజా, కళాశాల ప్రిన్సిపాల్ మురళిధర్‌రావు తదితరులు ఉన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

## ప్రజల అభివృద్ధి కోసమే పల్లెనిద్ర

- వందకు పైగా గ్రామాల్లో పల్లెనిద్ర చేసిన ఏకైక నాయకుడు మంత్రి నిరంజన్‌రెడ్డి
- పల్లెనిద్రలతో గ్రామాల్లో మెజార్టీ సమస్యలు పరిష్కారం
- 9 ఏళ్లలో వనపర్తి నియోజకవర్గంలో అన్ని విధాలుగా అభివృద్ధి
- మంత్రి నిరంజన్‌రెడ్డి నిరంతర శ్రమజీవి
- పల్లెనిద్రలో పాల్గొన్న మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గంలో గడిచిన 9 ఏళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డిని ఆదరించాలని సింగిరెడ్డి వాసంతి అన్నారు. బుధవారం నాడు శ్రీరంగాపురం మండలంలోని జానం పేట గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పలు వీధిలో పర్యటించి ప్రజలతో ముచ్చటించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో గత 60 ఏళ్లలో జరిగిన అభివృద్ధి కేవలం 9 సంవత్సరాలలో చేసి చూపించిన ఘనత మంత్రి నిరంజన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో వనపర్తిని అభివృద్ధి విషయంలో అగ్రస్థానంలో నిలిపారని అన్నారు. మంత్రి నిరంజన్ రెడ్డి పనితీరుతో జిల్లాకు నూతన మెడికల్, ఇంజనీరింగ్, వ్యవసాయ, మత్స్య కళాశాలలు వచ్చాయని, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు తో వ్యవసాయానికి సాగునీటి విషయంలో మరింత తోడ్పాటు అవుతుందని ఆమె వివరించారు. మంత్రి నిరంజన్‌రెడ్డి కృషి వల్ల 60 ఏళ్లలో ఎన్నడు లేని విధంగా గ్రామీణ ప్రాంత రోడ్డు పట్టణ ప్రాంత రోడ్లు అభివృద్ధి చెందాయని అందుకు నిదర్శనం ప్రజల కండ్ల ముందే ఉందన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న మంత్ర నిరంజన్‌రెడ్డి నిరంతర శ్రమజీవిని ఆమె అన్నారు. వనపర్తి నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతున్న తరుణంలో మంత్రి నిరంజన్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ఆమె కోరారు. అంతకు ముందు గ్రామంలో గల ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి -కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక



కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్18 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడానికి 40 రోజుల పాటు కార్యకర్తలు సైనికుల వలె కష్టించి పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూచకుళ్ల రాజేష రెడ్డి అన్నారు. తెల్కపల్లి మండలం వట్టిపల్లి గ్రామంలో ప్రజా చైతన్య యాత్రను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి నిర్వహించారు. గ్రామంలో ప్రజా చైతన్యయాత్రకు మహిళలు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు పార్టీ శ్రేణులు అహర్నిశలు పని చేయాలన్నారు. ఈ అవకాశం మళ్లీ రాదని, ఈ దఫా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని రావడానికి ప్రతి నాయకులు, కార్యకర్తలు శక్తి వంచన లేకుండా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ రూపొందించిన కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలపై ప్రజల్లో చర్చ జరుగుతుందని, పేదవాడికి న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీయేనన్నారు. బీఆంఎస్ పార్టీ మరోసారి మోసం చేయడానికి ముందుకు వస్తుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆయన విమర్శించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ సంక్షేమ గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. తెల్కపల్లి మండలం బోరబండ తాండకు చెందిన గ్రామ సర్పంచ్ నీలమ్మ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తిమ్మాజిపేట మండలం మారేపల్లి గ్రామానికి చెందిన 100 మంది, రుక్మిద్దిన్ గడ్డకు చెందిన 50మంది బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఉమాదేవికుమార్, తాడూర్ జెడ్పీటీసీ రోహిణి గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ సుమిత్ర, వైస్ఎంపీపీ నిర్మల, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పర్వతాలు, అవంతి శంకర్, బద్యనాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ధనలక్ష్మి దేవీ అలంకరణలో అమ్మవారు



అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని బుధవార్‌పేట ఆంజనేయస్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం ధనలక్ష్మి దేవీ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పాండురంగనాయక దేవాలయంలో ప్రతిష్టించిన అమ్మవారు ధనలక్ష్మి దేవీ అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు, మహిళా భక్తులు తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**వెల్దండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన దొబ్బల రవి అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాద్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి భార్యకు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అదే విధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాఘాయిపల్లి గ్రామానికి చెందిన రాజేష్‌ను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్, శంకర్ నాయక్, వెంకటయ్య, జగన్, చందునాయక్, శ్రీశైలం, రమేష్ తదితరులు ఉన్నారు.



మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

## పారిశుద్ధ్య కార్మికులకు దసరా పండుగకు బట్టల పంపిణీ



**బాలానగర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** గ్రామ పరిశుభ్రత కోసం అహర్నిశలు పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు దసరా పండుగ కొరకు కొత్త దుస్తులు పంపిణీ చేసినట్లు బాలానగర్ గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బంది గర్వంగా ఉండాలని, ప్రతి సంవత్సరం దసరా పండుగకు కొత్త బట్టలు పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. పంచాయతీ సిబ్బంది శ్రమ వల్లనే మన గ్రామంలో మురికి, చెత్త లేకుండా మనం ఆరోగ్యంగా ఉండటానికి మనకు ఎంతో మేలు చేస్తున్నారని, అలాంటి కార్మికులకు బట్టలు పంపిణీ చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు తదితరులు ఉన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు



**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ మేరకు పార్టీ జిల్లా కార్యాలయంలో మహిళా సభ్యురాలు బతుకమ్మ ఆటాపాటలతో ఆడిపాడారు. మహిళలు వివిధ రకాల పూలతో తయారు చేసి పార్టీ కార్యాలయానికి తీసుకొచ్చారు. ఆడి పాడి ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పద్మవేణమ్మ, ఉపాధ్యక్షురాలు యాదమ్మ, పట్టణ అధ్యక్షురాలు కాళేశ్వరమ్మ, పుష్పలత, సుజాత, పోచమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మాచారం నుంచి 300మంది పాదయాత్ర

**- మాచారాం డిప్యూటీ సర్పంచ్ చిన్నారపల్లి రవి**



**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్18, ప్రభాతవార్త:** జడ్చర్లలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు మాచారం నుంచి 300మందికి పైగా గ్రామస్తులతో కలిసి పాదయాత్రగా తరలివెళ్లినట్లు సర్పంచ్ రవీందర్‌రెడ్డి, డిప్యూటీ సర్పంచ్ చిన్నారపల్లి రవి తెలిపారు. ఈమేరకు సభకు గ్రామం నుంచి ర్యాలీగా డప్పు వాయిద్యాలతో , డీజే సౌండ్స్‌తో ర్యాలీగా తరలారు. ఈ సందర్భంగా డిప్యూటీ సర్పంచ్ రవి మాట్లాడుతూ సీఎం సభకు వేలాదిగా ప్రజలు తరలివచ్చి మద్దతు తెలిపారని ఆయన గెలుపు ఖాయమైందన్నారు. జడ్చర్ల నుంచి లక్ష్మారెడ్డి హ్యాట్రిక్ విజయం తప్పక సాధిస్తారన్నారు. సభకు వందలాదిగా తరలిన మాచారం గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు.

## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి
- యూత్ కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం



అనిరుధ్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఏర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వమే సోనియా గాంధీ డిక్లేర్ చేసిన ఆరు గ్యారంటీలను తప్పక అమలు చేస్తామని కాంగ్రెస్ పథకాలను క్షేత్ర స్థాయిల కార్యకర్తలు, నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్నారు. రాజాపూర్ మండలంలో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గుండ్లపొట్లపల్లికి బీజేపీ కి చెందిన 3వ వార్డు సభ్యుడు కృష్ణయ్య, ఈద్గాన్‌పల్లికి చెందిన బీఆర్ఎస్ 3వ వార్డు సభ్యుడు నవీన్‌రెడ్డి తోపాటు 10మంది కాంగ్రెస్‌లోచేరారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల నూతన యువజన కాంగ్రెస్ కమిటీ సభ్యులకు నియామక పత్రం అందజేశారు. వారందరికీ అనిరుధ్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ జడ్చర్లలో గత తొమ్మి దేండ్లుగా చేసింది ఏమీ లేదన్నారు. అంతకముందు బాలానగర్ మండలం చిన్నరేవల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 30మంది నాయకులు పార్టీలో చేరారు.

## కుల,స్థానిక పత్రాల కోసం నిరుద్యోగుల ఎదురుచూపులు

**వీపనగండ్ల,అక్టోబర్ 18,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం బి.ఇడి,డి.ఇ.డి టెట్ క్వాలి ఫై అయినా విద్యార్థుల కోసం టిఆర్టి నోటిఫికేషన్ విడుదల చేసింది.అయితే ఆన్లైనో దరఖాస్తు పూర్తి చేయడానికి కుల ధ్రువీకరణ పత్రం అవసరం ఉన్నందున వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన నిరుద్యోగులు తహసీల్దార్ కార్యాలయంలో కుల ధ్రువీకరణ పత్రంకోసం అప్లికేషన్ ఇచ్చిన ఇప్పటిదాకా కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వడం లేదని టిఆర్టి అప్లై చేసుకోవడానికి ఈ నెల 21 ఆఖరు తేదీ అని ఇంకా మూడు రోజులే అవకాశం ఉన్నందున నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు.తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఎన్నికల విధులతో ఉండడం వలన నిరుద్యోగులకు సరైన సమయానికి కుల,ఆదాయ,స్థానిక ధృవీకరణ పత్రాలు ఇవ్వడం లేదని నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

## గడపగడపకు కాంగ్రెస్

**దేవరకద్ర,అక్టోబరు 18 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రం లో బుధవారంకాంగ్రేస్‌పార్టీ గడపగడపకు కాంగ్రేస్ కార్యక్ర మాన్ని నిర్వహించింది.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లా డుతూ కాంగ్రేస్ ఎన్నికల మేనిఫెస్టోలో చాలా బాగుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు పార్టీకి అండగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి కిషన్ రావు,ఓబిసి మండల అధ్యక్షుడు పాపిగాని అంజనేయులు,నాయకులు వై శ్రీనివాస్‌రెడ్డి,తుమ్మలి నరసింహ్మారెడ్డి,ప్రభు,మహేశ్,గాండ్ల రమేశ్, గోపాల్,కావలి మహేశ్,వార్డు సభ్యుడు రవీందర్‌రెడ్డిలతో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన విద్యార్థి ఉద్యమనేత

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 18,ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్య మంలో ఉమ్మడి జిల్లాలో కీలకంగా పనిచేసిన విద్యార్థినేత వన పర్తి మండలం చిమనగుంట పల్లికి చెందిన ఉదయ్ కిరణ్ బుధవారం వనపర్తి మంత్రి నివాసంలో బీఆర్ఎస్ లో చేరారు.రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.రానున్న ఎన్నికల్లో కీలకంగా పనిచేయాలని,ప్రభుత్వ మేనిఫెస్టోను ప్రతి గడపకూ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు.

## బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బీఆర్ఎస్ నాయకులే బాగుపడుతారు!

- కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే సకల జనులు బాగు పడుతారు
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే కేవలం బీఆర్ఎస్ పార్టీ నాయకులే బాగుపడుతారని, కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే సకలజనులు బాగుపడుతారని కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ గడప గడపకు ప్రచార కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి మండలంలోని రఘుపతిపేట, లింగసానిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో పొందుపరిచిన పథకాల గురించి ఇంటింటికి తిరుగుతూ తెలియజేశారు.ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అధికారంలోకి రాగానే గ్యాస్ సిలిండర్ రూ.500లకు అందజేస్తామన్నారు. ప్రతి ఇంటికి గృహజ్యోతి క్రింద 200 యూనిట్లు ఉచితంగా కరెంట్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఉంటే రూ.5లక్షలు, రైతు భరోసా క్రింద ప్రతి సంవత్సరం కౌలు రైతుకు రూ.5వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, యువ వికాసం క్రింద విద్యార్థులకు రూ.5లక్షలు, విద్య భరోసా కార్డు ఇస్తుందన్నారు. అంతే కాకుండా చేయూత క్రింద రూ.4వేల ఫించన్, రూ.10లక్షల ఆరోగ్య శ్రీ భీమా అందజేస్తుందన్నారు. ప్రజలకు చేరవయ్యే విధంగా కాంగ్రెస్ పార్టీ మెనిపెస్టోలో పథకాలను చేకూర్చిందన్నారు. అనంతరం పలువురు నాయకులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.





గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి కసిరెడ్డి, పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పుతున్న కసిరెడ్డి నారాయణరెడ్డి

## కొల్లాపూర్‌కు ఇండస్ట్రీయల్ జోన్ తెస్తా..!

**- బీజేపీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్‌రావు**

**కొల్లాపూర్,అక్టోబర్18 ప్రభాతవార్త:** కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి 2 జాతీయ రహదారులతో పాటు ఇండస్ట్రీయల్ జోన్ తీసుకొస్తానని బీజేపీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు, కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్లేని సుధాకర్‌రావు అన్నారు. బుధవారం కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని చిన్నంబావి మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువ భరోసా సభలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని గత పాలకులు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, సిట్టింగ్ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డిలు ఇద్దరు తోడు దొంగలని, ఒకరి పార్టీని ఒకరు మార్చుకుంటూ ప్రజలను మోసం చేస్తూ గత 25 సంవత్సరాలుగా నియోజకవర్గ అభివృద్ధికి నోచుకోలేదని, చేతకాని నాయకులను ప్రజలు ఎన్నుకోవద్దని ఆయన సూచించారు. గత 2018 ఎన్నికల్లో కేంద్ర బీజేపీ రోడ్డు రవాణా శాఖ మంత్రి గట్కారి ఆధ్వర్యంలో తాను సోమశిల సిద్దేశ్వరం బ్రిడ్జి జాతీయ రహదారి తీసుకొస్తానని హామీ ఇచ్చానని, తనను గెలిపించకపోయిన చెప్పిన మాట ప్రకారం సుమారు రూ.2వేల కోట్లతో బ్రిడ్జికం జాతీయ రహదారిని మంజూరు చేయడం జరిగిందన్నారు. తాను పుట్టిన గడ్డకు రుణం తీర్చుకోవడం జరిగిందని, ప్రస్తుతం రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని సంవత్సరం లోపు రూపురేఖలు మారుస్తానని ఆయన హామీ ఇచ్చారు. నంద్యాల నుంచి కల్వకుర్తి వరకు జాతీయ రహదారితో పాటు రాయచూర్ నుంచి వయా గుందిమల్ల, వెల్టూర్, చిన్నంబావి మండల కేంద్రం మీదుగా కొల్లాపూర్ వరకు మరో జాతీయ రహదారిని తీసుకొచ్చి 100 పరిశ్రమలతో కూడిన పారిశ్రామిక వాడను నియోజకవర్గానికి తీసుకొస్తానని ఆయన హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో వేల మంది విద్యార్థులకు శిక్షణ తరగతులు చేపట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అలాగే 120 మంది మహిళలకు దుస్తుల పరిశ్రమ తీసుకొని రావడం జరిగిందన్నారు. 300 మంది బాలికలకు 5వేల రూ॥ల స్కాలర్‌షిప్ అందించి విద్య పరంగా ప్రొత్సహించడం జరిగిందన్నారు. గత 5 సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై దృష్టి సారించి ప్రశ్నించడం జరిగిందని, మామిడి రైతులకు ప్రాసెసింగ్ యూనిట్ కోసం పోరాటం చేశామని, అలాగే చిన్నంబావి మండల పరిధిలోని చివరి ఆయాకట్టు రైతుల కోసం పలు ఆందోళన చేపట్టామని, అయినా నేతలు నేటికి పట్టించుకోవడం లేదన్నారు. నియోజకవర్గంలో శ్రీశైలం నిర్వాసితుల కోసం జీవో 98 ప్రకారం ఉద్యోగాలు కల్పిస్తానని, లేనిచో రాజీనామా చేస్తానన్న ఎమ్మెల్యే పార్టీలు కండువాలు మారుస్తూ ప్రజలను మోసం చేశారని వారిని ఇంటికి పంపించాలని పిలుపునిచ్చారు. మాదాసి కురువ మరియు వాల్మీకి బోయలకు ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ పార్టీని గెలిపిస్తే కొల్లాపూర్ నియోజకవర్గానికి రైల్వేలైన్, పారిశ్రామిక వాడ, మరో జాతీయ రహదారి, మిని లిఫ్టులను పునరద్ధరించి చివరి ఆయకట్టు రైతులకు న్యాయం చేస్తానని ఆయన అన్నారు. పార్టీలు మారే దొంగలకు ఓట్లు వేసి మోసపోవద్దని, గెలిచిన, ఓడిన తాను మాత్రం బీజేపీ పార్టీనే నమ్ముకొని పనిచేస్తానని, అధికారం లేకపోయిన నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడ్డానని, ఒక్క అవకాశం ఇచ్చి నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు జగ్గారి శ్రీధర్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు చెన్నయ్యయాదవ్, బొగ్గు కుర్మయ్య, కిరణ్‌కుమార్, సంపత్‌కుమార్, భీముడు, ఆయా గ్రామాల నుంచి విచ్చేసిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్‌రావు

## మేము చేసిన అభివృద్ధే గెలుపుకు సోపానాలు

**-మక్తల్ ఎన్నికల ఇన్‌చార్జి ఆంజనేయులుగౌడ్**

**నారాయణపేట ప్రతినిధి, అక్టోబర్18 ప్రభాతవార్త:** సాధించుకున్న తెలంగాణ అభివృద్ధికి పలు పథకాలను ప్రవేశ పెట్టి 9 సంవత్సరాల్లో అభివృద్ధి దశలో తీసుకెళ్లిన కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలు సంకల్పంతో ఉన్నారని మక్తల్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి అధ్యక్షతన ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం చేసిన వివిధ పథకాల వల్లే తెలంగాణ రాష్ట్రంలో రైతులు బాగు పడ్డారన్నారు. తాగునీటి పథకాలను ప్రవేశ పెట్టి మిషన్ కాకతీయ క్రింద చెరువులను నింపి లక్షలాది ఎకరాలకు సాగుబడిలోకి వచ్చారని, పండిన పంటలకు దళారుల దోపడి గురి కాకుండా గిట్టుబాటు ధర, ఉచిత విద్యుత్, రైతు భీమా, రైతుబంధు పథకాలను కేసీఆర్ ప్రవేశ పెట్టి రైతులకు మేలు చేశారని, రాష్ట్రంలో ప్రతి ఇంట్లో ఒకరు లబ్దిదారులుగా ఉన్నారని, వీటి వల్లనే మా గెలుపు సాధ్యమన్నారు. ఎన్నికల కోడ్‌ను ఆసరగా తీసుకొని వ్యవసాయానికి కోతలు లేకుండా వదిలే విద్యుత్‌కు కోతలు పెట్టి రైతులను ఇబ్బందులు పెట్టరాదని, ఇది సరైన పద్దతి కాదన్నారు. ప్రస్తుతం పంటలు కోతలు పడి రైతు ధాన్యం అమ్ముకొని తీసుకొస్తున్న నగదును పట్టుకోవడం ఎన్నికల అధికారులకు తగదని ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి అన్నారు. తన పదవి కాలంలో కులమతాల బేధం లేకుండా అన్ని వర్గాల ప్రజలను ఆదుకునే సహాయం చేశారని, అదే పద్దతి మరోసారి గెలుపుకు దారి చూపుతోందన్నారు. విలేకరుల సమావేశంలో అమరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్త, నాయకులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మక్తల్ ఎన్నికల ఇన్‌చార్జి ఆంజనేయులుగౌడ్, చిట్టెం రాంమోహన్‌రెడ్డి

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**కల్వకుర్తి, అక్టోబర్18 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు తెచ్చిన రకరకాల పువ్వులైన తంగేడు, గునుగు, బంతి, చామంతి, మందార, గడ్డిపూలు, రోజా పువ్వులతో అందమైన బతుకమ్మలను తయారు చేశారు. కళాశాలప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి, రిటైర్డు ప్రిన్సిపాల్ సుధాకర్‌లు గౌరిదేవీకి పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమాలు పూర్తి చేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ సదానందంగౌడ్ మాట్లాడుతూ ఆడబిడ్డల అపూరపమైన పండుగ బతుకమ్మ అని, పుడమి మెచ్చిన పూల పండుగ బతుకమ్మ అని, ఫ్లవర్ ఆఫ్ ఫ్లెస్టివల్‌గా జీవ వైవిధ్యానికి నిదర్శనం, ఆంధ్రా అదిపత్యానికి నిదర్శనం మన బతుకమ్మ అని పేర్కొన్నారు. అనంతరం బతుకమ్మ పాటలతో కళాశాల ప్రాంగణమంతా మారుమోగింది. బతుకమ్మ ఉత్సవాలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సదానందంగౌడ్, వేణు, మల్లేష్, భీమేష్, బాలరాజు, రాజేష్, మల్లిఖార్జున్, నయిమ్,అలీ, జుబేర్, లక్ష్మికాంత్, లక్ష్మయ్య, సంతోష్, బాలయ్యతో పాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




పేర్చిన బతుకమ్మలతో కళాశాల అధ్యాపక బృందం

## నాగర్‌కర్నూల్ అభివృద్ధి ఎమ్మెల్యే మర్రన్నతోనే సాధ్యం

**- కాంగ్రెస్, బీజేపీ పార్టీలను వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరిక...**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ మున్సిపల్ పరిధిలోని ఎండబెట్ల గ్రామానికి చెందిన కుమ్మరి కులస్థులు, తిమ్మాజిపేట మండలం మారేపల్లి గ్రామానికి చెందిన యువకులు నాగర్‌కర్నూల్ అభివృద్ధి ఎమ్మెల్యే మర్రన్నతోనే సాధ్యమని, మర్రన్న వెంటే మేము అంటూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలను వీడి బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలోకి నూతనంగా చేరేవారందరికి మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నామని, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాన్ని యువకుల సహకారంతో అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు తన ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు పేద ప్రజల కోసం చేపడుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలోపలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.



పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

## టీడీపీతోనే పేదలకు న్యాయం

**టీడీపీ జాతీయ కార్యదర్శి, పరిగి నియోజకవర్గ ఇన్‌చార్జి కాసాని వీరేష్ ముదిరాజ్**

**గండీడ్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే బడుగు, బలహీన వర్గాలకు మేలు చేకూరుతుందని టీడీపీ పార్టీ జాతీయ కార్యదర్శి, పరిగి నియోజకవర్గ ఇన్‌చార్జి కాసాని వీరేష్ ముదిరాజ్ అన్నారు. బుధవారం రుసుంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి టీడీపీ పార్టీలోకి 50 మంది కార్యకర్తలు వీరేష్ ముదిరాజ్ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాసాని వీరేష్ ముదిరాజ్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాసాని వీరేష్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే చట్టసభల్లో కొట్లాడి సాధించుకోవాలని, టీడీపీ పార్టీ బలపర్చిన బడుగు, బలహీన వర్గాల అభ్యర్థులను గెలిపించి చట్టసభల్లోకి పంపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. టీడీపీ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి వారి సమస్యల కోసం కోసం నిరంతరంగా పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉన్నారు.



పార్టీలో చేరిన నాయకులతో కాసాని వీరేష్ ముదిరాజ్

## లలితాదేవీ అలంకరణలో అమ్మవారు

**చిన్నచింతకుంట అక్టోబర్ 18 ప్రభాతవార్త:** మండలంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. దుర్గామాత వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తున్నారు. బుధవారం రోజున శక్తిమాత లలితాదేవీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని ముచ్చింతల, కురుమూర్తి, మద్దూర్, లాల్‌కోట, చిన్నచింతకుంట తదితర గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని శ్రీ గంగా భవాని ఆలయంలో భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు. శ్రీ శివాలయంలో కుంకుమార్చన పూజలతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## జోరుగా ఇంటింటి ఎన్నికల ప్రచారం



**అడ్డాకుల, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం బీఆర్ఎస్ మండల నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం గడప గడపకు తిరిగి బీఆర్ఎస్ మండల నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం గడప గడపకు తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్వహించిన అభివృద్ధిని మెనిఫెస్టో, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తు అభ్యర్థి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అత్యధిక మోజర్టీ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు తిరుపతిరెడ్డి,మండల కోఆప్షన్‌ఖాజాగోరి,టౌన్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బాలరాజు,వెంకటేష్‌యాదవ్, మనోహర ఉన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో అర్హులను నియమించాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో అర్హత కలిగిన వారిని నియమించాలని డీపీఆర్ఓకు టీ యూడబ్ల్యూజే హెచ్ 143 ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందించారు. జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాల యంలో అసిస్టెంట్ డీపీఆర్ఓ, కెమెరా, వీడియో గ్రాఫర్లను నియమించడానికి చ ర్యలు తీసుకుంటున్నట్లు తమ దృష్టికి వ చ్చిందని వారు తెలిపారు. అర్హత కలిగిన వారిని కాకుండా ఇతరులకు అట్టి ఉద్యో గాలను కట్టబెడుతున్నారనే విషయం త మ దృష్టికి వచ్చిందని, అర్హులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. డీపీఆర్ఓ మీద పూర్తి విశ్వాసం, నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు, తెలంగాణ ఎల క్ట్రానిక్ మీడియా జర్నలిస్టు జిల్లా సంఘం అధ్యక్షులు ఖానాపురం ప్రదీప్, రాష్ట్ర నాయకులు అబ్దుల్లా ఖాన్, శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కార్యదర్శి రాజేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.